## పురుషుల కంటే స్రీలు సులువుగా మోసపోతారా?

| Key Term |
| --- |
| ***Artemis*** |
| **Mother Goddess of Ephesus** |

అవును కొన్ని సమయాలలోనే, అన్ని సమయాలలో కాదు!
బౌద్ధమతాన్ని ప్రారంభించనదెవరు? బుద్ధుడు.
ఇస్లాంనీ? మహమ్మద్. మార్మనిజమ్? జోసప్ స్మిత్.
ఈ ముగ్గురు వ్యక్తులు లక్షలాధి ప్రజలను ఆధ్యాత్మికమగా ప్రభావితం చేసారు. స్త్రీ పురుషులనేకులు మోసపరచబడి అనేకులను దారి తప్పించేవారుగా మారారు మోసమనేది ఒక పాప బాబుకు సంబంధించినది కాదు అది మానవాళికి సంబంధించినది.

కొద్దిమంది 1తిమోతి 2వ అధ్యాయమును చదివి స్త్రీలు ఎన్నడూ ప్రసంగించకూడదని బైబిలు చెప్పుచున్నదని నమ్ముతారు. సౌలు ప్రపంచవ్యాప్తముగా అన్ని సమయాలలోను అన్ని సాంప్రదాయాలలోను స్త్రీలు ప్రసంగించుట నిషేదించాడని అనేకులు నమ్ముతారు. ఎందుకు? హవ్వ మోసపరచబడింది గనుక, స్రీలందరూ చాలావరకు సులువుగా మోసపరచబడతారని వారి నమ్మకం.
1తిమోతి 2:14 సెలవిస్తుంది:

మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కాదా,
మరియు ఆదాము మోసపరచబడలేదు గాని, స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను"

### ఎఫెసీలో అర్తెమి భిన్నమతము



బైబిలు వాక్యభాగాలు మనకు అర్ధము కావాలంటే, ముఖ్యముగా అందులో వున్న సందర్భాన్ని అర్ధము చేసికొనుట ముఖ్యము. ఎఫెసు మొదటి శతాబ్ధములో విలాసవంతముతోను, అనైతికత్వముతోను, జ్ఞానమును వెదికేదిగానువుండి పేరు ప్రఖ్యాతిగల గొప్ప నగరముగా ప్రసద్ధికెక్కింది. ఇది ఒక విగ్రహారాధన సంబంధమైన వ్యాపార కేంద్రము (అపో.19:23-41 చూడండి). ఎఫెసీలో అర్తెమిదేవిని (డయానా) పూజించేవారు. ఆమెకు నిర్మించిన బంగారు గోపురము ప్రపంచ ఏడు వింతలులో ఒకటిగా ఎంచబడింది. దానిని కట్టుటకు 120 సంవత్సరాలు పట్టింది. అది సముద్రము నుండి కనబడేది.



అర్తెమిదేవి చాలా శక్తివంతమైన సంతానోత్పత్తి దేవతగా పిలువబడేది. ఆమె చిత్రపటమందు ఇరువైనాలుగు రొమ్ములు నగ్నంగా (లేక చిన్నచిన్న నీటి సంచులుగా) కనిపించేవి. ఆమె ఆసియా తల్లిగా ప్రసిద్ధిగాంచింది. ఆమెకు మానవజీవితంపై దురాత్మలపై ఉన్నతాధికారము కలదని ప్రజలు విశ్వసించి ఆరాధించేవారు. ఎపెసీయులు ఆదాముకు ముందే తల్లియైన హవ్వ వుందని భావించి (అర్తెమిదేవితోపాటు) పండుగ జరుపుకునేవారు. దాచబడిన జ్ఞానమును సంపాదించుట మేలని దానిని బట్టే నేడు ప్రజలు జ్ఞానోదయమును కలిగివున్నారని తలంచేవారు. నగరము అట్టి జ్ఞానాధికారము తోను నింపబడివుండేది. సంఘానికి లోపల వెలుపల విస్తారమైన అబద్ధబోధ చోటుచేసుకుంది. ఇక్కడున్న సంఘాన్ని సత్యములోనికి నడిపించుటకు తిమోతి చాలా ప్రయాసపడ్డాడు.

### ఎఫెసులో పౌలు సరిచేసిన అబద్ధబోద ఏమిటి?

సాంప్రదాయపరమైన మతవిశ్వాసపు కల్పనాకథలను గూర్చి పౌలు తిమోతికి కొన్ని మూల సిద్ధాంతాలను వుపదేశించాడు:

- స్త్రీ పురుషుని కంటే ముందు సృష్టింపబడలేదు గాని పురుషుడే స్త్రీ కంటే ముందు సృష్టింపబడినాడు.
- మంచి చెడుల తెలివిని బట్టి స్త్రీకి జ్ఞానోదయము కలుగలేదు. ఆమె మోసపరచబడింది.
- హవ్వ నుండి కలిగిన జ్ఞానము మేలుకరమైనది కాదు. వాస్తవానికి ఆమె పాపము చేసిన స్త్రీగా వున్నది.

## ఎఫెసులోని అర్తెమిదేవిని గూర్చిన భిన్నమత విశ్వాసాలకు పౌలు జవాబు

### ముగింపు

కొద్దిమంది క్రైస్తవ బోధకులు స్త్రీలు బైబిలును బోధించుటలో హద్దులు ఏర్పరుస్తారు ఎందుకంటే స్త్రీలు సులభముగా మోసపోతారని వారి భావన. ఇట్టి వివరణ పౌలు ఉద్దేశాన్ని నిరర్థకము చేయుచున్నది. పౌలు అర్తెమిదేవి విషయమైన మతవిశ్వాసపు తప్పుడు సిద్ధాంతాన్ని నిరర్థకము

చేస్తున్నాడు. సృష్టి క్రమములో మొదట పురుషుడని చెప్పుటలో  కేవలం పురుషులు మాత్రమే బోధించాలి వారికే అధికారమున్నదని ఋజువుచేయుటకు కాదని గుర్తించాలి.

**నాలుగు ముఖ్యమైన  ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?